క్లుప్తంగా

పోచమ్మ తల్లి ఉత్సవాలకు హాజరుకండి



జనగామ: పట్టణంలోని అంబేడ్కర్‌నగర్ పోచమ్మతల్లి దేవాలయంలో నిర్వహించ తలపెట్టిన 3వార్షిక కల్యాణోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ దేవస్థాన కమిటీ సభ్యులు రాజ నరసయ్య, విజయ్‌పాల్‌రెడ్డి, బీకే నాయక్, పోచమ్మ తల్లి ఉత్సవ కమిటీ మహిళా కన్వీనర్ దూసరి ధనలక్ష్మి, శ్రీకాంత్ గురువారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. అమ్మవారి ఆశీస్సులతో ఎమ్మెల్యే త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. వారి వెంట స్థానికులు సుజాత, మేఘమాల, లక్ష్మి, సమ్మక్క, మానస ఉన్నారు.

విద్యార్థినికి అభినందన



స్టేషన్‌ఘన్‌పూర్: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభతో ప్రథమస్థానంలో నిలిచిన స్టేషన్‌ఘన్‌పూర్ జెడ్పీఎస్ఎస్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని కడమంచి అక్షితను పాఠశాల హెచ్‌ఎం ఎం.సంపత్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఘన్‌పూర్ జెడ్పీఎస్ఎస్‌లో విద్యార్థిని అక్షితను గురువారం శాలువాతో సత్కరించారు. చిల్పూరు ఎంఈఓ గోవర్ధన్, ఇప్పగూడెం జెడ్పీఎస్ఎస్ హెచ్‌ఎం రఘుజీ, ఉపాధ్యాయులు శ్రీకాంత్, ఎంఆర్‌సీ సిబ్బంది గిరి, సునీత, జ్యోతి, లవన్, వెంకటేశ్వర్లు, మమత, రమేష్ పాల్గొన్నారు.

అభినందనీయం

పాలకుర్తి టౌన్: లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ఎంఈఓ పోతుగంటి నర్సయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో సుధా హైస్కూల్‌లో లయన్స్ క్వెస్ట్ జిల్లా చైర్ పర్సన్ డాక్టర్ సుభాష్, ట్రెస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక విజయ్ ఆధ్వర్యంలో టీచర్స్ ట్రైనింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. కె.రేణుక, కె వెంకట్‌రెడ్డి, హెచ్‌ఎం పుస్కూరి రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించాలి



నర్మెట: ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం బిల్లులు వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నక్కల రవి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పనులు ప్రారంభించి బేస్‌మెంట్ లెవల్ పూర్తిచేసినా ఫొటో క్యాప్చర్ కావడం లేదని జీపీ కార్యదర్శి లబ్ధిదారులను తిప్పుకోవడం సరికాదని ఇది పూర్తిగా సంబంధిత అధికారుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఎంపీడీఓ చొరవ తీసుకుని ఇళ్ల నిర్మాణానికి అనుమతులు, ఇంటి నంబరు కేటాయించేలా చర్యలు చేపట్టి లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు అందేలా చూడాలని కోరారు. సమావేశంలో శశిరథ్, మహేందర్, లబ్ధిదారులు నందిని, కవిత, కృష్ణవేణి, రేఖ, కనకయ్య, సంతోష, కవితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండ గ్రామానికి చెందిన లాల్ కొమురమ్మ కొద్ది రోజుల క్రితం మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబాన్ని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి గురువారం పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు. ఈ సందర్భంగా కొమురమ్మ చిత్రపటం వద్ద పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, నాయకులు తదితరులు ఉన్నారు.

హామీలు నెరవేర్చాలి



పాలకుర్తి: దివ్యాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకురాలు గాదరి శోభ డిమాండ్ చేశారు. గురువారం కోతులబాద గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. హామీలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 13వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు గడ్డం సోమరాజు, ఎల్లయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మోరీ ఇలా.. నీరు వెళ్లేదెలా..?

● దుర్వాసనతో ప్రజల అవస్థలు



పిచ్చిమొక్కలతో మూసుకుపోయిన మోరీ

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం శివారులో ఇప్పగూడెం–ఘన్‌పూర్ ప్రధాన రోడ్డు వెంట ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపునీరు, డ్రెయినేజీ నీరు సమీపంలోని కుంటలోని వెళ్లేలా పెద్దమోరీ ఉంది. అయితే ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు మోరీ దిగువ ప్రాంతంలో ప్లాట్లు చేసి మొరం పోయగా మోరీ నుంచి కుంటలోని నీరు వెళ్లే పరిస్థితి లేదు. ప్లాట్లు చేసి మొరం పోసిన ప్రాంతంలో ఏపుగా పిచ్చిమొక్కలు, చెట్లు పెరగడంతో మోరీ నీరు అంతా అక్కడే నిలుస్తుంది. దాంతో ప్రస్తుత వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వర్షపునీరు వస్తే మోరీ దెబ్బతినే ప్రమాదం పొంచి ఉంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రైవేట్ వ్యక్తులు తమ స్వార్థం కోసం చేసిన పనితో మోరీ నుంచి దిగువన ఉన్న కుంటలోని నీరు వెళ్లకుండా అక్కడే నిలిచి దుర్గంధం వ్యాపిస్తోంది. రోడ్డు వెంట వెళ్లేవారు ముక్కుమూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఈ విషయమై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఘనంగా చేనేత దినోత్సవం



జనగామ: చేనేత కార్మికులను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



స్టేషన్‌ఘన్‌పూర్: చేనేత కార్మికులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు



కొడకండ్ల: పూజలు చేస్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్: జాతీయ చేనేత దినోత్సవాన్ని పద్మశాలీ సంఘం, బీజేపీ, లయన్స్‌క్లబ్ మిలీనియం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ చిత్రపటానికి పూజలు చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం చేనేత కార్మికులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి టౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి

రఘునాథపల్లి: గ్రామాల్లో నెలకొని ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అధికారులను డిమాండ్ చేశారు. కుర్చపల్లి గ్రామంలో స్థానిక సమస్యలపై గురువారం సర్వే నిర్వహించారు. గ్రామంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వీధిలైట్లు, రోడ్లు గుంతలమయంగా ఉండడం, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు రాలేదని అన్నారు. కార్యక్రమంలో పుల్లయ్య, రాజు, నరేష్, వెంకటయ్య, పెద్దాపురం, యాదయ్య, యాకయ్య, కుమార్, అనీల్, శేఖర్, అజయ్, జానకీరాం, మహేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి



యూనిఫామ్ అందుకున్న విద్యార్థులతో హరిప్రసాద్

చిల్పూరు: విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని తిరుమలగిరి తహసీల్దార్ బాసెట్టి హరిప్రసాద్ అన్నారు. పల్లగుట్ట గ్రామానికి చెందిన సూర్యాపేట జిల్లా తిరుమలగిరి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న హరిప్రసాద్ తన తండ్రి రాములు జ్ఞాపకార్థం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 35 వేల విలువైన స్పోర్ట్స్ యూనిఫామ్‌లను పాఠశాల హెచ్‌ఎం పెనుమాటి వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ దేవ్‌సింగ్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. దాత తల్లి మాజీ జెడ్పీటీసీ బాసెట్టి వనజ, బాసెట్టి జయప్రకాష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

● డీసీసీ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి

నర్మెట: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలతో కన్నెబోయిన గూడెం రిజర్వాయర్ లెఫ్ట్ కెనాల్ నుంచి నర్మెట ఊరచెరువు, నల్లచెరువులలోకి గురువారం నీరు వదిలిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు, రైతులు ప్రజ్ఞాపురం శ్రీధర్, బాల్‌సింగ్, శ్రీనివాస్, చెవుల పరశురాములు, కన్నెబోయిన రామకృష్ణ, గొల్లపల్లి బాలచందర్, పుప్పాల సత్యనారాయణ, మోతీలాల్, కిషన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎంగా రవి



బచ్చన్నపేట: మండల ఐకేపీ ఏపీఎంగా మాదారపు రవి గురువారం పదవీ బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఏపీఎం కొత్తపల్లి నాగేశ్వర్‌రావు లింగాలఘన్‌పూర్ మండలానికి బదిలీ అయ్యారు. నర్మెట మండలం నుంచి వచ్చిన రవికి సీసీలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి సత్కరించారు. సీసీలు సందుల నర్సయ్య, విజయలక్ష్మి, తిరుమల, సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

గంజాయితో పట్టుబడిన వ్యక్తి రిమాండ్

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఇంతియాజ్ ఘన్‌పూర్ బస్టాండ్ సమీపాన గంజాయితో బుధవారం పట్టుబడగా గురువారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ జి.వేణు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక బస్టాండ్ సమీపాన ఇంతియాజ్ రూ.21,500 విలువైన 430 గ్రాముల గంజాయిని ఓ సంచిలో పట్టుకుని తిరుగుతుండగా ఎస్సై రమేశ్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్న విషయం పాఠకులకు విదితమే. కాగా, అతడిపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా యువతకు, విద్యార్థులకు గంజాయి విక్రయిస్తూ, చెడు అలవాట్లకు ప్రోత్సహించే వ్యక్తులుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కాగా, గంజాయితో వెళ్తున్న వ్యక్తిని పట్టుకున్న ఎస్ఐ రమేష్‌ను, హెచ్‌సీ మగ్దుం, కానిస్టేబుల్స్ నరేష్, శ్రీనివాసరావు, మల్లేష్, జమాలుద్దీన్, మారుతిలను సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

తాగునీటి సమస్య పరిష్కారం

చిల్పూరు: తీగలతండా పంచాయతీ పరిధిలోని తీగలతండా, వాచ్యతండా, గిర్నితండాలో ఇటీవల తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతుండగా విషయాన్ని చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, కాంగ్రెస్ నాయకులు పుట్ట రాజు, మాలోత్ లక్ష్మితాకూర్‌లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు బోర్ వేయించాలని ఆదేశించారు. దీంతో గురువారం వాచ్యతండాలో బోర్ పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి విమల, నాయకులు తీగల సాంబరాజు, బానోతు రమేష్, జక్కుల వీరస్వామి, మారబోయిన ఎల్లయ్య, పులి సంపత్, దేవేందర్, యాదగిరి, తిరుపతి పాల్గొన్నారు.

పుస్తెమట్టెల అందజేత



బచ్చన్నపేట: తమ్మడపల్లి గ్రామంలో ఆ గ్రామ సఫాయి గోల్కొండ బాబు కూతురు వివాహానికి మాజీ సర్పంచ్ బేజాడి సిద్దులు పుస్తెమట్టెలను గురువారం అందించారు. కార్యక్రమంలో దాసరి బుచ్చిరెడ్డి, మేకల భిక్షపతి, మూల బుచ్చిరెడ్డి, దొమ్మాట రవీందర్, ముక్క నాగయ్య పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన



తరిగొప్పుల: సమావేశంలో పాల్గొన్న అధికారులు



నర్మెట: మాట్లాడుతున్న వైద్యాధికారి సుకన్య

తరిగొప్పుల: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, 1నుంచి 19 సంవత్సరాల పిల్లలందరికీ అల్బెండాజోల్ మాత్రలు వేయించాలని డీపీఎంఓ పరుశరాములు,హెల్త్ సూపర్‌వైజర్ పద్మావతి అన్నారు. గురువారం మండలకేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు,అంగన్‌వాడీ టీచర్లకు ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈనెల 11వ తేదిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ అంగన్‌వాడీ కేంద్రం నుంచి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అల్బెండా జోల్ మాత్రలు వేయించాలన్నారు. ఐసీడీఎస్ సూపర్ రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణే లక్ష్యం

నర్మెట: నులిపురుగుల నివారణే లక్ష్యంగా సిబ్బంది చర్యలు చేపట్టాలని మండల వైద్యాధికారి సుకన్య తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పీహెచ్‌సీలో గురువారం ఏర్పాటు చేసిన మండలస్థాయి కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లకు, ప్రభుత్వ, ప్రైవైటు పాఠశాలల ఉపాధ్యాయులకు, ఆశ కార్యకర్తలకు నివారణ దిశగా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. డీపీఎంఓ దేవిక, సూపర్ వైజర్లు భాగ్య, పద్మావతి, ఏఎన్ఎంలు, సుల్తానా, కరుణ, కమల, సరిత, విజయశాంతి, లావణ్య, అమృత, అనిత, కమలమ్మ పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలను వేయాలి

బచ్చన్నపేట: ఒకటి నుంచి తొమ్మిది సంవత్సరాల వయస్సు పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం ఆల్‌బెండా జోల్ మాత్రలను తప్పకుండా వేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ సృజన అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఎన్‌డీడీ ప్రోగ్రామ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడారు. ప్రోగ్రామ్ అధికారి తేజ, డాక్టర్ శ్రీనివాస్, స్టెల్లా, అరుణ్‌కుమారి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



చిల్పూరు: మల్కాపూర్ గ్రామానికి చెందిన నామాల రవి భార్య సరిత అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరింది. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో విషయాన్ని కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, నామాల మల్లేష్, పశుల వెంకటేష్‌లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన సీఎం సహాయ నిధి నుంచి చికిత్స నిమిత్తం రూ. 2.50 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించి గురువారం హనుమకొండలో రవికి అందజేశారు.

ఆర్టీఐ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

జనగామ: సమాచార హక్కుచట్టం రెండవ అప్పీలు, ఫిర్యాదులకు పరిష్కారంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త, జనగామ ఎడ్యుకేషనల్ సోషల్ అండ్ సివిక్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు ఎండీ తఫ్జిల్ తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. రెండవ అప్పీళ్లు, ఫిర్యాదులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. రియల్ టైం ట్రాకింగ్ సిస్టం అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

కొడకండ్ల: తల్లి పాలు బిడ్డ ఎదుగుదలకు ఎంతో దోహదపడుతాయని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తహసీల్దార్ కోల చంద్రమోహన్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తల్లిపాల విశిష్టతను వివరించి పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భారతి, సూపరువైజరు సరళ, ఎఎన్ఎం సైదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

శిశువు అభ్యున్నతికి కృషి

దేవరుప్పుల: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి శిశువు అభ్యున్నతికి కృషి జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.సావిత్రి అన్నారు. గురువారం కామారెడ్డి గూడెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అన్నప్రాసనం, అక్షరాభ్యాసం చేపట్టారు.

లౌకిక శక్తులు ఐక్యం కావాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

జనగామ రూరల్: కార్మిక, కర్షకుల కార్పొరేట్ల దోపిడీకి, మత విద్వేషాలకు వ్యతిరేకంగా లౌకిక శక్తులు ఐక్యం కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ అన్నారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రజా సంఘాల కార్యాలయంలో నిరసన కార్యక్రమాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ కార్యదర్శి మంగ బీరయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చందు నాయక్ మాట్లాడారు. పట్టణ అధ్యక్షుడు ఉర్సుల కుమార్, నాయకులు కర్రె రాములు, మబ్బు ఉప్పలయ్య ఒద్యా నాయక్, గంధ మల్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పేలిన ట్రాన్స్‌ఫార్మర్

నర్మెట: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఒక్కసారిగా పేలడంతో బయభ్రాంతులతో ప్రజలు పరుగులు తీసిన సంఘటన వెల్దండలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. జనావాసాలల మధ్యన పిచ్చిమొక్కలు తీగలతో అల్లుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లో గత కొద్ది రోజులుగా పొగలు వస్తుండగా గురువారం సాయంత్రం ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలిపోయి మంటలు వ్యాపించాయి. దీంతో సమీప ఇళ్లలోని వారు పరుగులు తీశారు. ప్రమాదంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించాలని గత కొద్దిరోజులుగా సిబ్బందికి తెలిపినా ఫలితం లేకుండా పోయిందని ప్రజలు తెలిపారు.

ముందస్తు రక్షాబంధన్ సంబురాలు

సాక్షి నెట్‌వర్క్: ముందుస్తు రక్షాబంధన్ సంబురాలను జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యార్థినులు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు. విద్యార్థులు నైతిక విలువలతో విద్యలో రాణించి భావిభారత పౌరులుగా ఎదగాలని హెచ్‌ఎంలు సూచించారు. కాగా, జిల్లా కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో రక్షాబంధన్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. సామూహికంగా మంగళహారతులతో సోదరులను స్వాగతించారు.



జనగామ: సోదరులకు రాఖీ కడుతున్న అక్కాచెల్లెల్లు



జనగామ రూరల్: వాసవీక్లబ్ గెలాక్సీ ఆధ్వర్యంలో..



దేవరుప్పుల: మాదాపురంలో..



తరిగొప్పుల: రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు



బచ్చన్నపేట: రాఖీలు చూపిస్తున్న విద్యార్థులు



నర్మెట: రాఖీలు కట్టుకున్న విద్యార్థులు



జఫర్‌గఢ్: తిడుగు పాఠశాలలో..



కొడకండ్ల: ఏడునూతుల పాఠశాలలో..

సంక్షిప్త సమాచారం

నిత్యావసర సరుకులు..

పాలకుర్తి టౌన్: మండల కేంద్రానికి చెందిన నారబోయిన యాదగిరి అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, గురువారం కామెల్ క్యూ సాఫ్ట్‌వేర్ కంపెనీ సహకారంతో పాలకుర్తి అమ్మ చారిటబుల్ ట్రస్టు సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి హరీశ్ పాల్గొన్నారు.

రాజకీయ భిక్షపెట్టిన రాజయ్యనే విమర్శిస్తావా..?

లింగాలఘణపురం: స్థానికేతరునివైన నీకు రాజకీయ భిక్షపెట్టిన మాజీ ఎమ్మెల్యే రాజయ్యనే విమర్శిస్తావా అంటూ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాసు, నియోజకవర్గ కోఆర్డినేటర్ చౌదరిపల్లి శేఖర్, మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డిపై మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్యనాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు సోమిరెడ్డి, లింగాల వెంకటేశ్, శ్రీహరి, సుధీర్, కరుణాకర్, కె.వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

'రాజయ్యను విమర్శించే ముందు కడియంతో రాజీనామా చేయించాలి'

రఘునాథపల్లి: బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రాజయ్యను కాంగ్రెస్ నాయకులు విమర్శించే ముందు ఎమ్మెల్యే కడియంశ్రీహరిలతో రాజీనామా చేయించాలని పార్టీ నాయకుడు, మాజీ ఎంపీపీ కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నాయకులు ముసిపట్ల విజయ్ పాల్గొన్నారు.

పోలీస్ కళాజాతా

చిల్పూరు: ప్రజలందరి బాగుకోసమే జాగృతి పోలీస్ కళాజాతా ఏర్పాటు ఉద్దేశ్యమని, కళాజాతా చూసిన ప్రతీ ఒక్కరిలో మార్పు రావాలని కోరుకుంటున్నామని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ అన్నారు. వెంకటాద్రిపేట గ్రామంలో బుధవారం రాత్రి జాగృతి పోలీస్ కళా బృందంచే చదువు, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్య వివాహాలు, బాలకార్మికులు, హ్యూమన్ ట్రాఫికింగ్, భరోసా, సీసీ కెమెరాల ఏర్పాటు, గుట్కా, గంజాయి, డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కళాబృందం ఇన్‌చార్జ్ నాగమణి, సభ్యులు విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజు, చిరంజీవి, నాయకులు ఎన్నకూస కుమార్, చల్లా రాజమహేందర్‌రెడ్డి, వలబోజు బ్రహ్మచారి గ్రామస్తులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల కమిటీ ఎన్నిక



బచ్చన్నపేట: మండల కేంద్రంలోని విజయ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొమ్మెన ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా పడిగల సత్తిరెడ్డి, చిట్టి చెంద్రారెడ్డి, కూరెళ్ల వెంకట్‌రెడ్డి, ఎనుగుల కనుకయ్య, ఆగయ్య, బండారి రాములు, పందిపెల్లి రాజిరెడ్డి, నర్ర కర్ణాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. సిబ్బందిగా రాగీరు మహేష్, కూరెళ్ల భాస్కర్‌రెడ్డి, పిట్టల సిద్దిలింగం, బొమ్మెన శ్రీకాంత్‌లను నియమించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జఫర్‌గఢ్: మండలంలోని హిమ్మత్‌నగర్, వడ్డెగూడెం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటంబాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ బృందంతో కలిసి గురువారం పరామర్శించారు. హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన చావనబోయిన యాకయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన దశదినకర్మలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం వడ్డెగూడెంలో మృతి చెందిన జిట్టబోయిన సోమయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు.

హరితహారం



చిల్పూరు: చిన్న పెండ్యాల గ్రామంలోని పంచముఖ ఆంజనేయ స్వామి, ఎల్లమ్మ, మార్కెండేయ దేవస్థానాల ప్రాంగణాల్లో గురువారం గౌడ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి క్రాంతికుమార్‌ల ఆధ్వర్యంలో హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి మొక్కలు నాటారు. కార్యక్రమంలో రాజమోహన్, రవి, టి.సంపత్‌కుమార్, మొగిళి, లక్ష్మీనారాయణ, రామ్మూర్తి, సమ్మయ్య, జనగాం యాదగిరి, గజ్జెల దామోదర్, కీర్తి సత్యనారయణ పాల్గొన్నారు.